శ్రీ మహాలక్ష్మీ స్తోత్రం (కోల్హాపూర్)


శ్రీరస్తు

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కోల్హాపూర్ శ్రీ మహాలక్ష్మీ స్తోత్రం - భావార్థముతో -

01. మాతర్నమామి కమలే! కమలాయతాక్షీ!
శ్రీ విష్ణు హృత్కమలవాసిని! విశ్వమాతః!
క్షీరోదజే! కమలకోమల గర్భ గౌరి!
లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

కమల, కమలములవంటి కన్నులు కలది అయిన జగన్మాతకు, ప్రణామములు. శ్రీ మహావిష్ణువు యొక్క హృదయమనే పద్మమునందు ఎల్లప్పుడు వసించే తల్లివి నీవు. క్షీరసాగరము నుండి ఆవిర్భవించి, ధవళ వర్ణముతో మెరిసిపోయే అద్భుత సౌందర్య వతివి. నిన్ను ఆరాధించేవారికి నీవే దిక్కు కదా మాతా!

- - - === - - -

02. త్వం శ్రీరువేంద్రసదనే మదనైకమామాతః
జ్యోత్స్నాసి చంద్రమసి చంద్రమనోహరాన్యే।
సూర్యే ప్రభాసీ చ జగత్త్రియతయే ప్రభాసి
లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

మన్మథునికి జననివైన ఓ మాతా! శ్రీ మహా విష్ణు నివాసములో నీవు శ్రీదేవివై వెలుగుతున్నావు. చంద్రబింబమును పోలిన ముఖసౌందర్యమును కలిగిన నీవు, చంద్రునివలె వెన్నెలను, సూర్యునివలె దివ్య కాంతిని ప్రసాదిస్తున్నావు. మాతా నన్ను కరుణించు.

- - - === - - -

03. త్వం జాతవేదసీ సదా దహనాత్మశక్తిః
వేదాస్త్వ యా జగదిదం వివిధం విదధ్యాత్।
విశ్వంభరోపి బిభృయా దఖిలం భవత్యా
లక్ష్మి! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

లక్ష్మి! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

అమ్మా, అగ్నిదేవునిలోని దహించే శక్తివి నీవు. నీ కరుణవలననే సృష్టికర్తయైన బ్రహ్మదేవుడు సమస్త సృష్టికార్యమును నిర్వహించగలుగుతున్నాడు. విష్ణువు పోషణా భారాన్ని వహిస్తున్నాడు. నీవు లేకుండా ఉన్నప్పుడు హరుడు ఈ సమస్త విశ్వాన్ని హరిస్తున్నాడు.

– – – === – – –

04. తత్యక్త మేతదమతే హరతే హరోపీ
త్వం పాసి హంసీ వదధాసి పరావరాసి।
ఈఢ్యో బభూవ హర నప్యమవే త్వదాస్త్యా
లక్ష్మి! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

లక్ష్మి! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

ఈ విషయాన్ని గనుక అవగతము చేసుకున్నట్లయితే, ఈ విశ్వము యొక్క సృష్టి, పోషణ, లయము మూడూ కూడా, నీవలననే సంభవించుచున్నవని తెలుస్తోంది. సృష్టి, యొక్క పోషణభారము వహించే శక్తి విష్ణువునకు నీ సాహచర్యము వలననే కదా సంభవించింది.

– – – === – – –

05. శూర స్త ఏవ సగుణో సబుధ స్సంధన్యో
మాన్యస్య ఏవ కులసీలకలాకలాపైః।

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఏక శ్శుచి స్త హి పుమాన్ సకలేపి లోకే
లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

జగన్మాతా! ఎవరిమీద నీ కరుణా దృష్టి ప్రసరిస్తుందో, అతడే శూరుడు. అతడే గుణసంపన్నుడు. అతడే ధన్యుడు. విద్వత్తు కలవాడు. శీలసంపద కలవానిగా అతడే గౌరవించబడుతున్నాడు. ఈ ప్రపంచములో అత్యంత పవిత్రుడు అతడే.

- - - === - - -

06. యస్మిన్ వసేహ్ క్షణ మహాపురుషే గజేశ్వే
స్త్రైణే త్వణే సరసీ దేవకులే గృహేన్నే।
రత్న ప్రతిత్రిణి వశౌ శయనే ధరాయామ్
లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

పురుషునిలో భాగ్యరేఖ, స్త్రీయందు విలాసము, గజము, మృగరాజైన సింహము, పక్షులు, సరీసృపములు, గృహము, దేవాలయము, ఆహారము, భూమి, మొదలైన అన్నిటిలో నిండి ఉన్నది నీ అంశయే కదా మాతా!

- - - === - - -

07. త్వత్ స్పృష్ట మేవ సకలం శుచితాం లభేత
త్వత్యక్త మేవ సకలం త్వశుచీహ లక్ష్మీ
త్వన్నామయత్ర చ సుమంగళేవ తత్ర
శ్రీ విష్ణుపత్నీ! కమలే! కమలాల యేపి॥

Kiron Type Institute

అమ్మా! నీవు వసించినచోటే శుచి, శుభ్రత, నీవులేని జోట నిస్సత్తువ నిల్చి ఉంటాయి. నీవు ఎవరివద్ద ఉంటావో వాడే కలవాడు. నీవు లేనప్పుడు వాడు ఏమీ లేనివాడే. నీ నామము అత్యంత శుభప్రదమైనది.


– – – === – – –

08. లక్ష్మీం శ్రియం చ కమలాం కమలాలయాం చ
పద్మాం రమాం నళినయుగ్మ కరాం చ మాం చ।
క్షీరోదజాం అమృతకుంభకరా మిరాంచ
విష్ణుప్రియా మితి సదా జపతాం క్వ దుఃఖం॥

ఇరువైపుల భద్రగజములు కలశములతో అభిషేకిస్తుండగా, శంఖ పద్మములతో కొలువబడుతూ, గంధర్వ స్త్రీలు నీకు వింజామరాలు వీస్తూండగా, దేవతలంతా నీకు నమస్కరిస్తుండగా, స్వర్ణ పీఠముపై కొలువై ఉన్న తల్లిని నా దుఃఖములు తీర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

– – – === – – –

॥ ఇతి శ్రీ మహాలక్ష్మీ స్తోత్రం సంపూర్ణం ॥







(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియచేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)